విశ్వసేన వాయిస్, దిన పత్రిక

లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల, నియోజకవర్గాల మరియు మండల వారిగా రిపోర్టర్లు కావలెను ఫోన్ నంబర్:

9440701703



అను దినం - జనం వాయిస్

https://www.viswasenavoice.com

# విశ్వసేన వాయిస్

VISWASENA VOICE TELUGU DAILY

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక : 14 గురువారం 05 - 06 - 2025 ఎడిటర్ : ఎం రవీందర్ సెల్ : 9440701703 పేజీలు : 06 వెల : 04


# రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

- కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత





**విశ్వసేన వాయిస్, జూన్ 04, హైదరాబాద్:** రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు

# విధ్వంస పాలనపై ప్రజలు గెలిచిన రోజు

- అరాచక పాలనపై ప్రజల విజయానికి ఏడాది
- ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి



**విశ్వసేన వాయిస్, జూన్ 04, అమరావతి:** 2024 అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి.. కూటమి ప్రభుత్వం పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు అని పేర్కొన్నారు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున

# నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు

- నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు
- జగన్‌లా కక్షసాధింపు రాజకీయాలు సరికాదు
- జగన్ తప్పులు రుజువైతే చట్టప్రకరం చర్యలు
- కేబినేట్ భేటీలో మంత్రులతో సిఎం చంద్రబాబు



**విశ్వసేన వాయిస్, జూన్ 04, అమరావతి:** ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు.. ఇప్పుడు నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని ఎటు తీసుకుపోతున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ మేరకు కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను జైల్లో పెట్టారని.. జగన్‌ను కూడా జైలులో పెడతామంటే ఎలా కుదురుతుంది.. అది కరెక్ట్ కాదు కదా' అని మంత్రులతో సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలో సీఎం

# పవన్ కళ్యాణ్‌కు యువగళం పాదయాత్ర పుస్తకం

- నాటి రాక్షస పాలన కళ్లకు కట్టిందన్న డిప్యూటీ సిఎం



**విశ్వసేన వాయిస్, జూన్ 04, అమరావతి:** యువగళం' పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు మంత్రి నారా లోకేశ్ అందజేశారు. క్యాబినెట్ భేటీకి హాజరయ్యేందుకు సచివాలయానికి వచ్చిన పవన్‌ను లోకేశ్ కలిసి అందించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతమైందన్నారు. నాటి అనుభవాలను కళ్లకు కట్టినట్లుగా పుస్తకరూపంలోకి తేవడంపై లోకేశ్‌ను ప్రశంసించారు. అరాచక పాలన అంతమై నేటికి ఏడాది పూర్తయిందని.. గత ప్రభుత్వ పీడకలను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. పాదయాత్ర నాటి అనుభవాలను పవన్‌తో లోకేశ్ పంచుకున్నారు. రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై పుస్తకాన్ని (రూపొందించారు.

# పాలన చేతగాని కాంగ్రెస్ పార్టీ

- వేములవాడ కోడెల మృతి దారుణం
- ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్ పాయిజనింగ్
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**విశ్వసేన వాయిస్, జూన్ 04, సిద్దిపేట:** కాంగ్రెస్ పార్టీకి పాలన చేతగావడం లేదని ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. వేములవాడలో కోడెల మృతి, ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేయడం చేతకావడం లేదని వ్యాఖ్యానించారు. ఎర్రగడ్డ మానసిక రోగులకు తగిన ఆహారం కూడా అందడం లేదని 70 మంది అస్వస్థతకు గురయ్యారని, ఈ విషయంపై ఇప్పటివరకు సీఎం నుంచి ఎలాంటి స్పందన

# రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

మొదటిపేజీ తరువాయి నోటీసులు ఇచ్చినట్లేనని..మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చన్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బుర్జు ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండె కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని.. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదంటూ నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని.. గోదావరి పెన్నా అనుసంధానం పేరిట నీళ్ల తరలింపును తక్షణమే అడ్డుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జల దోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు. ఎనిమిది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదన్నారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. గోదావరి నీటిలో వెయ్యి టీఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌లో ధర్నా చేయనివ్వకపోతే జిల్లాల్లో, గల్లీల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ప్రాంగణం మంగళవారం ఉదయం ఉద్రిక్త వాతావరణాన్ని చూసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జారీ చేసిన నోటీసులకు వ్యతిరేకంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన ఈ ధర్నాకు భారీ సంఖ్యలో జాగృతి కార్యకర్తలు తరలివచ్చారు. కవిత తన వ్యాఖ్యలతో ఈ వ్యవహారాన్ని పూర్తిగా రాజకీయ కుట్రగా అభివర్ణించారు. కేసీఆర్ తన గట్టి గుండెతోనే కాళేశ్వరం లాంటి మహత్తర ప్రాజెక్టును నిర్మించారని చెప్పారు. 'ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించబడ్డాయి. ఇలాంటి ప్రాజెక్టుపై ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాళేశ్వరం కమిషన్ కాదు, ఇది కాంగ్రెస్ కమిషన్. ప్రాజెక్టును బద్నాం చేయడమే వారికి గోల్,' అని విమర్శించారు. బీజేపీపై కూడా కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణ బీజేపీ నేతలు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదు. ఎన్డీఏలో చంద్రబాబు ఉన్నాడన్న కారణంతో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పట్టించుకోవడం లేదు. ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా నోరు విప్పకపోవడం శోచనీయం. ఆయన కనీసం బనకచర్ల ప్రాజెక్టు విషయానికైనా స్పందించాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావాల్సిన బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలి,' అన్నారు. ఈ ధర్నా సందర్భంగా పోలీసులు జాగృతి కార్యకర్తలను అరెస్ట్ చేసిన అంశాన్ని కూడా కవిత తీవ్రంగా ఖండించారు. 'మంచిర్యాల, రామగుండం ప్రాంతాల నుంచి ధర్నాకు వస్తున్న కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంత దుర్మార్గం. ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము. హైదరాబాద్‌లో అవకాశం ఇవ్వకపోతే, జిల్లాల్లో, గల్లీల్లో ధర్నాలు చేస్తాం. ఇది ఉద్యమం,' అని స్పష్టం చేశారు. తుదిగా, గోదావరి నీటిపై తెలంగాణకు వున్న హక్కును సాధించే వరకు తమ పోరాటం ఆగదని, తెలంగాణ జాగృతి ఉద్యమం మరోసారి సజీవంగా మారిందని కవిత జోష్ చూపించారు. ఈ ధర్నా ద్వారా కవిత తిరిగి బలమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించినట్టు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# విధ్వంస పాలనపై ప్రజలు గెలిచిన రోజు

మొదటిపేజీ తరువాయి

విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారన్నారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయని.. ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజల గెలుపు అని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయి. ఈ గెలుపు ఐదు కోట్ల ప్రజల గెలుపు. ప్రజా తీర్పు మా కూటమి బాధ్యతను మరింత పెంచింది. చంద్రబాబు గారి పాలనానుభవం, పవనన్న ఆశయానికి మోదీ గారి ఆశీస్సులు పుష్కలంగా లభించడంతో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం ప్రారంభమైంది. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ఐదు కోట్ల ప్రజలకు కృతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ఇదే స్ఫూర్తితో మాకు అండగా నిలుస్తారని కోరుతున్నాను. ప్రజా తీర్పుదినం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు' అని మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# పాలన చేతగాని కాంగ్రెస్ పార్టీ

మొదటిపేజీ తరువాయి

కనిపించలేదని మండిపడ్డారు. వేములవాడలో కోడెల మరణం కొనసాగుతుండగా ప్రభుత్వం స్తంభించినట్లే ఉంది అని వ్యాఖ్యలు చేశారు. అనేక కోడెలు గడ్డి లేక చనిపోతున్నా, ప్రభుత్వం పట్టింపు తీసుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాకు బాధ్యత అప్పగిస్తే కోడెలను కాపాడుతాం అని స్పష్టత ఇచ్చారు. ఈ మధ్యే మాపై కేసులు పెట్టడం, కమిషన్ల ఏర్పాటు– చేయడం తప్ప అసలు సమస్యలపై ప్రభుత్వాన్ని పట్టించుకోడం లేదని, నిజమైన ప్రజా సమస్యలను వదిలి మిగతా విషయాల్లో బిజీ అయ్యారని తెలిపారు. ఇక రేపటి కేబినెట్ సమావేశంలో రైతు బంధు డబ్బులను వెంటనే విడుదల చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని తీవ్రంగా పిలుపునిచ్చారు.

# పవన్ కళ్యాణ్‌కు యువగళం పాదయాత్ర పుస్తకం

మొదటిపేజీ తరువాయి జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా యువగళం అంటూ యువగళం పుస్తకంపై పవన్ ప్రశంసలు కురిపించారు. అలాగే ఇతర మంత్రులకు కూడా మంత్రి లోకేశ్ యువగళం పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతం అయ్యిందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్ళకి కట్టినట్లుగా పుస్తక రూపంలో తేవడంపై లోకేష్‌ను ప్రశంసించారు. ఈరోజుకు అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికీ జనం మర్చిపోలేదన్నారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో యువనేత లోకేష్ పంచుకున్నారు.

# నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. 'జగన్ తప్పు చేశాడు కదా? మనం ఎందుకు చర్యలు తీసుకోకూడదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రశ్నించగా.. 'అతను తప్పులు చేసినట్లు రుజువులు ఉంటే చట్టానికి దొరికితే మనం చర్యలు తీసుకోవాలి. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇది వరకు నేరస్థులు ప్రభుత్వానికి బయపడి వెళ్ళిపోయేవారని.. ఇప్పుడు మనం నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. గంజాయ్ బ్యాచ్ నేరాలు చేసిందని.. తప్పులు చేసి.. తిరిగి ప్రభుత్వంపైనే నెడుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సీఎంకు మంత్రులు అభినందలు తెలిపారు. కూటమిలోని పక్షాల మధ్య సమన్వయం బాగా ఉందని సీఎం అన్నారు. పీ4కు సంబంధించి ప్రతి జిల్లాలో ఒక కార్యాలయం ఏర్పాటు– చేయాలన్నారు. నియోజకవర్గం వరకు వెళ్లాలని మంత్రులకు సూచించారు. విజయ మాల్య లాంటి వాళ్ళు డబ్బులు తిని వెళ్ళిపోయారని.. రాజకీయ ముసుగులో ఉండి జగన్ నేరాలు చేస్తున్నారని విమర్శించారు. నేరస్థులను కూడా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. జగన్, మిథున్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందు జైలుకు వెళ్తారనే అంశంపై వైసీపీలో చర్చ జరుగుతోందని అన్నారు. తప్పులు చేసిన వారు ఎవరు కూడా తప్పించుకోకూడదని స్పష్టం చేశారు. చట్టం, న్యాయ ప్రకారం వెళ్ళాలని సీఎం తెలిపారు. నేరస్థుడు నేరం చేసి బయటకు వెళ్లిన తరువాత అతను ఏం చేస్తున్నాడనేది తెలుసుకోవాలన్నారు. ఆ సిస్టం వెంటనే అమలు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో సీఎం చంద్రబాబు అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. ఏ తప్పూ చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని గత ప్రభుత్వంలో జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు. మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ వేధించటం సరికాదన్న చంద్రబాబు.. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతామన్నారు. నేరం రుజువైతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. రాజకీయ కక్ష సాధింపులు మన ధోరణి కాదని.. ఈ తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు.

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
# విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



## అమరుడు ఉన్నం వెంకటేశ్వర్లు ఆశయాలు నేటి యువతకు ఆదర్శం

### మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు





**విశ్వసేన వాయిస్, జూన్ 04, తిరుమలాయపాలెం:** యువతరం గుట్కాలకు, మద్యం వ్యసనాలకు బానిసలు అవుతూ కుటుంబాలని ఆర్థిక ఇబ్బంది పాలు చేస్తున్న క్రమంలో నేనున్నానంటూ ప్రగతిశీల యువజన సంఘం నాయకుడు ఉన్నాం వెంకటేశ్వర్లు యువతకు ధైర్యాన్ని చెప్పే క్రమంలోనే రోడ్డు ప్రమాదంలో మరణించి నేటికి 17 సంవత్సరాలు అవుతుంది. ఈ సందర్భంగా బుధవారం తిరుమలాయపాలెం మండలం గోపాలపురం గ్రామంలో యువ నాయకుడు నేటి తరానికి ఆదర్శం భావాలు కలిగినటువంటి ఉన్నాం వెంకటేశ్వర్లు మరణించడం వారి కుటుంబానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీకి తీరం నష్టం అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ ఖమ్మం జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు అన్నారు. వెంకటేశ్వర్లు సారా ఉద్యమంలో కానీ, పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు కానీ, రైతులకు సరైన గిట్టుబాటు ధర ఇవ్వాలని, నకిలీ విత్తనాలు, ఎరువులు అరికట్టాలని రైతాంగ పోరాటంలో చురుగ్గా పాల్గొనే వెంకటేశ్వర్లు ఈ ఉద్యమానికి లేకపోవడం బాధ కలిగించిందని నాగేశ్వరరావు అన్నారు. అమరుడు కామ్రేడ్ వెంకటేశ్వర్లు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని ఆయన అన్నారు. వెంకటేశ్వర్లు స్థూపానికి పాల్గొన్న పలువురు నాయకులు పూలమాలలు వేసి వెంకటేశ్వర్లు ని 17 వర్ధంతి సందర్భంగా గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, పోట్ల వెంకటేశ్వర్లు, ఉన్నం దాసయ్య, గడి కొప్పుల మణెమ్మ, రుద్రమదేవి, జ్యోతి, అనంతరామయ్య, వీరమ్మ, ఉన్నాం సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్య తీసుకోవాలి

### రెవెన్యూ సదస్సులో సిపిఎం డిమాండ్





**విశ్వసేన వాయిస్, జూన్ 04, తిరుమలాయపాలెం:** మండల కేంద్రంలో 254 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమి 9 ఎకరాల ఒక రెండు కుంటలు భూమి ఉన్నది కానీ ఆ యొక్క భూమిలో కొందరు ఆక్రమంగా ఆక్రమించి సాగు చేస్తున్నారు. ఒక ఎకరం అక్రమంగా పట్టా పొంది ఆ యొక్క పట్టాకు ఎటువంటి ప్రొసీడింగ్స్ స్కెచ్ మ్యాప్ గాని ఏమీ లేకుండా పుస్తకం ఇచ్చారని చెబుతున్నారు. ఈ యొక్క విషయాలపై అనేకసార్లు ఉద్యమం నిర్మిస్తే ఇది ప్రభుత్వ భూమి అని ప్రభుత్వ వారు బోర్డు ఏర్పాటు చేశారు. కానీ ఇంతవరకు ఆ భూమి నుంచి బయటికి ఆక్రమదారులను పంపించకుండా అధికారులు సోడియం చూస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ఆరోపించారు. ఆ యొక్క ప్రభుత్వ భూమిలో ఐటిఐ కాలేజీ నిర్మించాలని అనేకసార్లు ఆందోళన నిర్మించాల్సిన పరిస్థితి వచ్చిందని ఆ యొక్క భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వారిపై చట్టరీత్య చర్య తీసుకొని ఆ భూమిలో ఐటిఐ కాలేజీ నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ సదస్సులో ఎమ్మార్వో కి మెమోరోనా సమర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం నాయకులు మద్దినేని శ్రీనివాస్, తురక స్వామి, సోమపొంగు రాము, నిరుసుల వెంకటేష్, కొమ్ము వెంకన్న, నేలమరి ఏసుబాబు, నిరసన నాగరాజు, కొమ్ము నాగేశ్వరరావు, ముత్తయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డా. శ్రీజ



**విశ్వసేన వాయిస్, జూన్ 04, తిరుమలయపాలెం:** ఈ తనిఖీల్లో ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది యొక్క హాజరు వివరములు పరిశీలించారు. కొందరు సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేసి ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే వర్షాకాలం సీజన్ దృష్టిలో ఉంచుకుని టెస్టింగ్ కిట్స్ మరియు మందులు ఇండెంట్ ముందుగానే జిల్లా కేంద్రం నుంచి తెచ్చుకొని అందుబాటులో ఉంచుకోవాలని, ఆరోగ్య ఉప కేంద్రాలలో మరియు గ్రామ కూడళ్లలో హెల్త్ క్యాంపు నిర్వహించాలని, వైద్యం నిమిత్తం హాస్పిటల్ కు వచ్చే ప్రజలకు త్రాగునీరు మరియు టాయిలెట్స్ నిర్వహణ సక్రమంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. సిలార్ సాహెబ్, యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, కార్యాలయ సిబ్బంది, వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమానికి హాజరైన చావా శివరామకృష్ణ



**విశ్వసేన వాయిస్, జూన్04, తిరుమలాయపాలెం:** మండల పరిధిలోని హైదర్ సాయిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుని ఇంటి వద్ద జరిగినటువంటి భూమి పూజ కార్యక్రమానికి హాజరైన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ వారితో పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తాటికొండ కిరణ్, చిమ్మ లింగయ్య, సిరిగధే ఉపేందర్, పోలే పొంగు నరసింహారావు, గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బచ్చోడులో భూ భారతీ చట్టం అవగాహన సదస్సు



**విశ్వసేన వాయిస్, జూన్ 04, తిరుమలాయపాలెం:** మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో మండల రేవేన్యు శాఖ అధికారుల ఆధ్వర్యంలో భూ భారతీ చట్టం గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రేవేన్యు డిప్యూటీ తహశీల్దార్ జి. సుధీర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్షణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ జి. సుధీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో సదస్సును నిర్వహించి స్థానిక ప్రజల రేవేన్యు సమస్యల్ని దరఖాస్తు ద్వారా తీసుకోవడం జరిగిందని, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిని క్షేత్రస్థాయిలో విచారణ చేసి పరిష్కరించడం జరుగుతుందని, బచ్చోడు రేవేన్యు పరిధిలో 95 దరఖాస్తును ప్రజల నుంచి నేరుగా స్వీకరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రాధిక, జ్యోష్న, రికార్డు అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఈఓ రమేష్, యువజన కాంగ్రెస్ మండల జనరల్ సెక్రటరీ గుగులోత్ సురేష్ నాయక్, రమేష్, వెంకన్న, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

అను దినం - జనం వాయిస్
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY

# రాష్ట్ర ప్రభుత్వం 4000 పెన్షన్ హామీ అమలు చెయ్యాలి

## సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్ డిమాండ్



**విశ్వసేన వాయిస్, జూన్ 04, భద్రాద్రి కొత్తగూడెం:** బుధవారం సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శీను నాయక్ పాల్గొన్నారు. ఈ సమావేశాని ఉద్దేశించి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న మండలంలోని గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన గ్రామ సభలో వృద్ధులు, దివ్యాంగులు పెన్షన్ల కోసం దరఖాస్తులు సమర్పించినప్పటికీ ఈరోజుకు వృద్ధులకు పెన్షన్లు రావడంలేదని ప్రభుత్వానికి హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీ స్కీములలో భాగంగా వృద్ధు లకు 2000 రూపాయల నుండి 4000 వేల రూపాయలు పెంచుతూ పింఛన్ ఇస్తామని ప్రకటించిన విషయం విధితమే. గత ప్రభుత్వ హయాంలో వృద్ధులకు 2000, పెన్షన్ ను ఇచ్చి వృద్ధులకు ప్రతినెలా బ్యాంక్ గ్రామ పంచాయితీ కార్యాలయములలో వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ఆరు గ్యారెంటీ స్కీములలో జీరో బిల్లుతో పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సహాయం అదే విధంగా, రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ, రైతు భరోసా ఇవన్నీ ప్రభుత్వం ఆమలు చేసిన విషయం విదితమే, జిల్లాలో 40 శాతం వరకు మాత్రమే రైతు భరోసా మూడు ఎకరాల లోపు వారికి బ్యాంక్లలో జమ కాబడినవి, 6 ఎకరాలలోపు ఉన్న రైతులకు రైతు భరోసా పైకం పడకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా రెండు లక్షల రుణమాఫీ కోసం రైతన్నలు ఇటు బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ కార్యాలయాల చుట్టూ, ప్రదక్షిణలు చేసి విసిగి పోయారని అన్నారు. రెండు లక్షల రుణ మాఫీ కొంతమందికి మాత్రమే మాఫీ డబ్బులు బ్యాంక్ లలో జమ కాబడినవి, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరీ మహిళలు వీరంతా ఎటువంటి ఉపాధి లేకుండా జీవిస్తూ ఉన్నారు. వీళ్ళు అందరూ ప్రభుత్వం అందించే పెన్షన్లు, పథకాలపై జీవిస్తున్నా వారేనని రోజువారి ఖర్చులకు సరిపడా డబ్బులు లేక, మందులు కొనుక్కునే స్థోమత లేక పెంచిన పెన్షన్లు ఎప్పుడు వస్తాయని ఎదురుచూస్తు న్నారు. ఇప్పటికైనా పెంచిన 4000వేల రూపాయల పెన్షన్ లు వెంటనే వృద్ధులకు ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వృద్ధులు, దివ్యాంగులు, రైతు భరోసా పైకం అందించి ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిందూర్ సైనికుడు సంపత్ కు టీడబ్ల్యూజేఎఫ్ సన్మానం

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి



**విశ్వసేన వాయిస్, జూన్ 04, ఖమ్మం:** ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న ఆర్మీ వీరుడు కొత్త సంపత్ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), ఖమ్మం జిల్లా కమిటీ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సన్మానించారు. స్థానిక టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆర్మీ వీరుడు సంపత్ కు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం టీడబ్ల్యూజేఎఫ్ బృందం సంపత్ ను సన్మానించింది. ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన సంపత్ లాంటి ఆర్మీ వీరులను సన్మానించికోవాల్సిన అవసరం అందరిపై ఉందని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రభుత్వమే ఓ బాధ్యతగా ఆపరేషన్ సింధూర్ ఆర్మీ వీరులను గౌరవించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఓ బాధ్యతాయుతమైన జర్నలిస్టు సంఘంగా ఫెడరేషన్ తరఫున సింధూర్ వీరుడు సంపత్ ను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తమ యూనియన్ కు చెందిన జర్నలిస్టు సోదరుడు కొత్త యాకేష్ తమ్ముడైన సంపత్ ఆపరేషన్ సిందూర్ లో పాల్గొనటం మా అందరికీ గర్వకారణమన్నారు. యుద్ధ వీరులను సన్మానించుకోవడం ఓ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా బాధ్యులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కొత్త యాకేష్, యెగినాటి మాధవరావు, కూరాకుల గోపీ, కె. వెంకటరత్నం, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, పత్తి శ్రీనివాస్, యాస లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తి తపస్సుతో ముందుకు సాగుతున్న కందాళ



**విశ్వ సేన వాయిస్, జూన్ 04, తిరుమలయపాలెం:** మండలం బంధంపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించబడిన శ్రీ శ్రీ శ్రీ నాభిశిల ముత్యాలమ్మతల్లి సమేత పోతురాజు స్వామి వారి ప్రతిష్టా మహోత్సవంలో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్న ఆయన, ఆలయ అభివృద్ధి కోసం ఆలయ కమిటీకి ?1,00,000/- విరాళం అందజేశారు.

# 42శాతం బీసీల రిజర్వేషన్ అమలు కై తీన్మార్ మల్లన్న హాజరవు సదస్సును జయప్రదం చేయండి




**విశ్వసేన వాయిస్, జూన్ 04, ఖమ్మం:** ఖానాపురం హవేలీ పూలే అంబేద్కర్ అధ్యయన వేదికలో పొడకంటి రాంబాబు అధ్యక్షతన జూన్ 10 న జరుగు బీసీల రిజర్వేషన్, బహుజన రాజ్యాధికార సదస్సు జయప్రదం కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కుల జనగణన నిర్వహించి బీసీల 42 శాతం ఉన్నారని ప్రకటించటం జరిగింది. దాన్ని చట్టబద్ధ చేయటంలో నత్త నడక నడవడమే కాక ఇది కేంద్ర ప్రభుత్వం పని అని చేతులు దులుపుకునే ప్రయత్నం చేయబోతుంది. కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై బీసీలను మోసం చేసే దిశగా ప్రయత్నిస్తున్నారు అని కనుక బీసీ సమాజం ఐక్యమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి బీసీ రిజర్వేషన్ అమలు అయ్యేంతవరకు బీసీ సమాజాన్ని చైతన్యం చేయాల్సిన బాధ్యత బీసీ నాయకత్వం పై ఉన్నదని అన్నారు. బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీను మాట్లాడుతూ వి.పి సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు జరిగిన మండల కమిషన్ ఉద్యమం ఇంకా మన కళ్ళముందే కనబడుతుంది రెండు శాతం బీసీలకు రిజర్వేషన్ పెరిగితే ఈ అగ్రకుల పార్టీలు ఎంత దుర్మార్గంగా వ్యవరించాయో ఈ బీసీ సమాజం ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. ఆనాటి వ్యతిరేకులే మళ్లీ బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తాము అంటే దాని వెనక ఎంతో రాజకీయ కుట్రా దాగే ఉంది. బీసీ సమాజాన్ని కాస్తంత నిద్రపుచ్చటం తప్ప రిజర్వేషన్ కల్పించే సిద్ధ శుద్ధి ఈ ఆధిపత్య కులాల పార్టీలకు ఉండదు. తెలంగాణ రాష్ట్ర యాదవ సంఘం నాయకులు కురాకుల నాగభూషణం మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు అయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని లేనియెడల బహుజన సమాజం ఆక్రోసానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గురికావలసి ఉంటుంది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర నాయకులు లింగన్నమైన లక్ష్మణ్, పులి అంబేద్కర్ అధ్యయన వేదిక నాయకులు టీవీ రాజు, తెలంగాణ యాదవ సంఘం జిల్లా నాయకులు భారీమలుసూర్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బద్రనాయక్, మున్నూరు కాపు జిల్లా నాయకులు నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

అను దినం - జనం వాయిస్ https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



## సినిమా పేజీ

# థగ్‌లైఫ్‌తో అభిరామి రీ ఎంట్రీ



**విశ్వసేన వాయిస్, జూన్ 04,** చిత్రపరిశ్రమలో మరోమారు సీనియర్ హీరోయిన్ అభిరామి పేరు బాగా వినపడుతుంది. మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ హీరోగా తెరకెక్కిన 'థగ్‌లైఫ్' మూవీతో అభిరామి కమల్ సరసన నటించి తిరిగి ఫామ్ లోకి వచ్చింది. జూన్ 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. అయితే ఈ ట్రైలర్‌లో ముఖ్యంగా కమల్ హాసన్, అభిరామి మధ్య ఘాటైన లిప్‌లాక్ సీన్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యింది. దీంతో ప్రజెంట్ జనరేషన్ వారు ఈ హీరోయిన్ గురించి సెర్చింగ్ మొదలు పెట్టారు.. కేరళకు చెందిన అభిరామి అసలు పేరు దివ్య గోపికుమార్. 1995లో 'కథపురుషన్' అనే మలయాళ సినిమాలో బాలనటిగా కనిపించి ఆ తర్వాత హీరోయిన్‌గా మారింది. తెలుగులో 'థ్యాంక్యూ సుబ్బారావు', 'చార్మినార్', 'చెప్పవే చిరుగాలి' వంటి సినిమాల్లో నటించారు. ఇక 2009లో రాహుల్ పవనన్‌తో ఆమె వివాహం జరిగి, దాదాపు పదేళ్ల పాటు– సినిమాలకు దూరంగా ఉన్న అభిరామి.. 2014లో తిరిగి రీ ఎంట్రీ ఇచ్చారు. నాటి నుంచి తన వయసు, ఇమేజ్, అనుభవాన్ని దృష్టిలో పెట్టు-కుని కథాబలమున్న చిత్రాలనే చేస్తూ వస్తున్నారు అభిరామి. కానీ అందం విషయంలో మాత్రం అలాగే ఉంది . 40 ఏళ్ళు దాటిన కూడా ఇప్పటికి యంగ్ లుక్ లో మెరుస్తూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా తనకు సంబంధించిన ఫోటోలు పంచుకుంది.

# గుడ్ వైఫ్ వెబ్ సీరిసితో వస్తోన్న ప్రియమణి



**విశ్వసేన వాయిస్, జూన్ 04,** ఒక్కప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పిన ప్రియమణి.. ప్రజెంట్ రీ ఎంట్రీ ఇచ్చి సిల్వర్ స్క్రీన్, స్మాల్ స్క్రీన్, డిజిటల్ స్క్రీన్ అని తేడాలు చూడడం లేదు. తనకు నచ్చిన కథలు ఎక్కడ లభిస్తే అక్కడ యాక్ట్ చేస్తుపోతుంది. రీసెంట్ గా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్ ఆమెకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టగా.. తాజాగా 'గుడ్ వైఫ్' అనే వెబ్ సిరిస్ తో రాబోతుంది ప్రియమణి. అమెరికన్ వెబ్ సిరీస్ 'ది గుడ్ వైఫ్' ఆధారంగా ఈ వెబ్ సిరీస్ రూపొందినట్లు సమాచారం. సెక్స్ కుంభకోణంలో చిక్కుకున్న తన భర్తను రక్షించేందుకు ఓ మాజీ లాయర్ చేసిన పోరాటం నేపథ్యంలో అదిరిపోయే థ్రిల్లింగ్, ఎమోషనల్ డ్రామాగా ఉండనుంది. త్వరలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సిరీస్ కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కాగా ఈ మూవీలో ప్రియమణి లుక్ చాలా డిఫరెంట్ గా ఉంది. సాధారణంగా పాన్ ఇండియా రిలీజ్ అంటే హిందీతో పాటు దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఇలా విడుదల చేస్తూ వస్తున్నారు. కానీ ఇప్పుడు ఈ సిరీస్ రిలీజ్ అంతకు మించి అని చెప్పాలి. హిందీ, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలతో పాటు మరాఠీ, బెంగాలీలో కూడా సిరీస్ స్ట్రీమింగ్ చేయనున్నట్లు జియో హాట్ స్టార్ ఓటీటీ పేర్కొంది.

# సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ బర్త్‌డే



**విశ్వసేన వాయిస్, జూన్ 04,** తొలి సినిమాతోనే తన ప్రత్యేకతను చాటుకొని కేజీఎఫ్‌తో ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. 'సలార్'తో తన టాలెంట్‌తో అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్నారు. జూన్ 4న ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ , ప్రభాస్‌లు విషెస్ చెప్పారు. మీ మాటల కంటే.. మీ విజన్ ఎక్కువగా మాట్లాడుతుంది. తెరపై మీ మ్యాజిక్ చూసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్'తో సూపర్ హిట్‌ను అందుకున్న ప్రభాస్ కూడా విషెస్ చెప్పారు. హ్యాపీ బర్త్‌డే మై సలార్. సలార్ పార్ట్2లో మరింత విధ్వంసం చేయడానికి ఎదురుచూస్తున్నా. లవ్యూ అని తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. నిర్మాణ సంస్థలు కూడా ప్రశాంత్ నీల్ ఫోటోలు షేర్ చేస్తూ విషెస్ చెబుతున్నాయి. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో తీయనున్న సినిమాతో ప్రశాంత్ నీల్ బిజీగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత 'సలార్ 2' పనులు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఇక 18 ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కప్పు గెలవడంపై ప్రశాంత్ నీల్ భావోద్వేగానికి గురయ్యారు. ఆనందంతో ఎగిరి గంతేశాడు. ఈ వీడియోను ఆయన సతీమణి లికితా రెడ్డి ఇన్‌స్టాలో షేర్ చేస్తూ.. 'క్రేజియెస్ట్ క్రికెట్ ఫ్యాన్‌కు ఇది పర్‌ఫెక్ట్ బర్త్‌డే గిఫ్ట్' అంటూ రాసుకొచ్చారు.